సాక్షి ప్రకాశం
ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



పేదలకు అండగా జగనన్న పాలన

రాష్ట్రంలో పేదలకు అండగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. టంగుటూరులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

- 8లో..



పశుపోషకుల ఆదాయం పెంచేందుకు కృషి

పశుపోషకుల ఆదాయం పెంచేందుకు పశువైద్యాధికారులు కృషి చేయాలని పశువ్యైద్యాధికారి బేబిరాణి అన్నారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
42/28

వాతావరణం

ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వేడిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ఏపీ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా సిద్ధయ్య



బేస్తవారిపేట: ఏపీ నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా బేస్తవారిపేటకు చెందిన ఇండియన్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ దూదేకుల సిద్ధయ్య నియమితులయ్యారు. ఈ మేరకు నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాజీ నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ పదవి రావడానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ, ముఖ్య నాయకులకు సిద్ధయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్

ఒంగోలు: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని పాలిసెట్ జిల్లా కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. ఒంగోలులో 8 సెంటర్లు, మార్కాపురంలో 4 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఒంగోలులో 3351 మందికిగాను 2877 మంది, మార్కాపురంలో 1579 మందికిగాను 1358 మంది హాజరయ్యారు. మొత్తంగా 4930 మందికిగాను 4235 మంది హాజరయ్యారు.

ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అబ్జర్వర్ అందుబాటులో..

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా వచ్చిన మయూర్ కే మెహతా ప్రతి రోజు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు జిల్లా కేంద్రం ఒంగోలులోని ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారని సమాచార పౌర సంబంధాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఏజెంట్లు, సాధారణ ప్రజలు ఏవైనా ఫిర్యాదులు, వినతులు ఉంటే కలిసి తెలియచేయవచ్చని లేదా 92810 34503 ఫోన్ నంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానం



చిన్నారులు వేసిన చిత్రాన్ని అందుకుంటున్న అమ్మన్నరాజా

ఒంగోలు: చిన్నతనం నుంచే క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యనభ్యసించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడం సాధ్యపడుతుందని జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి డి.అమ్మన్నరాజా అన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న బొమ్మరిల్లు బాలల సంరక్షణ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. వసతి, భోజన సదుపాయాలను పరిశీలించి వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. స్థానిక రాంనగర్ 3వ లైనులో ఉన బాలసదన్, శిశుగృహాలను సందర్శించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని చిన్నారులకు వివరించారు. బాలసదన్‌లో చిన్నారుల వివరాలడిగి తెలుసుకున్నారు. చిన్నారులు వేసిన చిత్రాన్ని అందుకుని అభినందించారు.

మేం నమ్ముతాం నిన్నే జగన్

పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు పెద్దపీట వేస్తూ వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదలైంది. 'హామీలు అటకెక్కించడం, మాయమాటలు చెప్పడం, ప్రజలను బురిడీ కొట్టించడం' అనే పదాలకు తావు లేకుండా 'చెప్పింది చేస్తాం.. చేసేదే చెబుతాం' అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను మరింత ఆలోచింపజేస్తోంది. 2019 ఎన్నికల వేళ కేవలం రెండు పేజీల మేనిఫెస్టోతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వైఎస్ జగన్.. 2024లోనూ అదే పంథాను కొనసాగించారు. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి మాదిరి అమలుకు సాధ్యం కాని హామీలివ్వకుండా, చేయగలిగిన వాటినే సీఎం వైఎస్ జగన్ ప్రకటించడాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. అన్నదాతలు, మహిళలు, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలు, వ్యాపార, ఉద్యోగ వర్గాలవారు వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకల జనులకు మేలు చేసేదిగా ఉందని, మేం నమ్ముతాం నిన్నే జగన్ అంటున్నారు ప్రజలు.



జగన్ మాట ఇస్తే చేస్తాడంతే



సీఎం జగన్ మాట ఇస్తే చేస్తాడంతే. ఆయన పేదల పక్షపాతి అని మరోమారు నిరూపించారు. సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరిగెత్తించేలా నూతన మ్యానిఫెస్టో ఉంది. పేద ప్రజలకు ఇస్తున్న వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి పథకాలన్నీ మరో 5 ఏళ్లపాటు కొనసాగిస్తానని ప్రకటించడం, రైతులకు పంట రుణాలపై సున్నా వడ్డీ పథకం అమలు, మహిళా సాధికారతకు సున్నా వడ్డీ పథకం అమలు వంటివన్నీ కూడా పేద ప్రజల ఆకాంక్షలే. చంద్రబాబు బూటకపు అబద్ధపు హామీలకు బ్రాండ్ అంబాసిడర్ అని, కనుక ఆయన సూపర్ సిక్స్ పథకాలే కాదు ఆకాశాన్ని అరచేతిలో ఉంచుతానని చెప్పినా ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ జనం ఆయన మాటలను నమ్మే పరిస్థితి లేదు.

– బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే, ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి

జగన్ చెప్పినవన్నీ చేశారు..



వైఎస్ జగన్‌మోహనరెడ్డి చెప్పినవన్నీ చేసి చూపించాడు. ఈసారి కూడా సాధ్యా సాధ్యాలు పరిశీలించి చేయగలిగింది మాత్రమే చెప్పాడు. జనాల్లో కూడా జగన్ చెప్తే చేస్తాడనే నమ్మకం ఉంది. ఆ నమ్మకాన్ని పోగొట్టుకోకుండా ఉండేందుకు సాధ్యమైనవి మాత్రమే చెప్పాడు. మోసం చేసే ఆలోచన లేదు. చేయనివి వంద చెప్పేకన్నా చేసేవి పది చాలు.

– ఊట్ల వెంకటేశ్వర్లు, వెంగాయపాలెం, కురిచేడు మండలం

మహిళల పక్షపాతి జగనన్న



2019 ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నేరవేర్చారు.
మహిళల పక్షపాతిగా జగనన్న పథకాలు అమలు చేయటం అభినందనీయం. 2024 ఎన్నికల కోసం మేనిఫెస్టోలో అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే పథకాలనే అమలు చేస్తానని చెప్పటం ఆయన పనితీరుకు నిదర్శనం. జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆసరా సున్నా వడ్డీ రుణాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తానని చెప్పటం సంతోషంగా ఉంది.

– భూదాల భాగ్యమ్మ, అచ్చమ్మ, కొనకనమిట్ల

నిజాయితీగా చెప్పారు



ఎస్సీలు మొత్తం జనాభాలో కనీసం 50 శాతం దళితులు ఉండి, దళితుల జనాభా 500 ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయటం శుభ పరిణామం. గత ఎన్నికల్లో చెప్పిన, చెప్పని పథకాలన్నీ 99 శాతం అమలు చేసి, వాటిని మరింత పెంచుతూ భవిష్యత్తు ప్రణాళికను ఇంత నిజాయితీగా చెప్పగలగడం ఒక్క జగన్‌కే చెల్లుతుంది. సీఎం జగన్ చేయగలిగేదే చెబుతాడు, చెప్పించి కచ్చితంగా అమలు పరుస్తాడు.

– ననగర కోటి, ఎస్సీ నాయకుడు, వల్లూరు గ్రామం, టంగుటూరు మండలం.

జగనన్న పై ప్రజల్లో పూర్తి నమ్మకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పెట్టారు. ఈ మేనిఫెస్టోలో వైఎస్సార్ చేయూతకు ఇస్తున్న రూ.75 వేలను రెట్టింపు చేయటం, వ్యవసాయానికి ఇచ్చే రైతు భరోసా నిధులను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచటం, అమ్మ ఒడి నిధులను రూ.15 వేల నుంచి రూ.17 వేలకు పెంచటం, ఎంఎస్ఎంఈ రాయితీలను ఇక నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఇస్తానని చెప్పటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలపై ఉన్న అంకితభావానికి నిదర్శనం. వాహనమిత్రలో ఆటోలే కాకుండా లారీలు, ఇతర వాహనదారుల యజమానులకు అవకాశం కల్పించటం వారికి మంచి అవకాశం.

– మేరుగు నాగార్జున, మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి

చంద్రబాబు కేజీ బంగారం ఇస్తానన్నా జనం నమ్మరు



చంద్రబాబు భావసారూప్యత లేని పొత్తులతో ఇచ్చిన మేనిఫెస్టోకు గ్యారెంటీ, వారంటీ లేదు. ఆయన కేజీ బంగారం ఇస్తానన్నా, బెంజికారు ఇస్తానన్నా జనం నమ్మరు. అంబేడ్కర్ భావజాలంతో సామాజిక, సాధికారతకు పెద్దపీట వేస్తూ సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేశారు. ఆయన చేయగలిగిందే చెప్పారు. చెప్పింది కచ్చితంగా అమలు చేసి తీరుతారు. జగనన్న తన పాలనలో దళిత కాలనీలు అభివృద్ధి చేసుకోవటానికి అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రజలు మే 13వ తేదీ ఎప్పుడు వస్తుందా తమ ఓట్లతో ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిగా ఎప్పుడు ఎన్నుకుందామా అని ఎదురుచూస్తున్నారు.

– ఆదిమూలపు సురేష్, మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి

పేదలకు వరం..



ఇళ్లలేని మాలాంటి పేదలకు వైఎస్సార్ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో ఇల్లు కట్టించారు. దాన్ని కొనసాగిస్తూ మళ్లీ మేనిఫెస్టోలో ప్రకటించడం చాలా సంతోషం. ఈ రోజుల్లో ఇంటి స్థలం దొరకడమే లక్షల్లో కూడుకున్న పని. అలాంటిది ఇంటి పట్టాతోపాటు ఇల్లు కూడా జగనన్న కట్టిస్తున్నాడు. నాకు ఇప్పటికే ఇల్లు మంజూరైంది. నిర్మాణంలో ఉంది. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయి.

– కిరణ్‌కుమార్, పూలసుబ్బయ్య కాలనీ, మార్కాపురం.

మహిళలకు ఆర్థిక భరోసా



సీఎం జగన్ మహిళల గురించి ఆలోచించినట్లు గతంలో ఎవరూ ఆలోచించలేదు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రూ.45 వేల నుంచి రూ.లక్ష ఐదు వేలకు పెంచుతూ వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం ఎంతో ఆనందం కలిగించింది. చేయగలిగింది చెప్పి.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేసి శభాష్ అనుకున్న ప్రభుత్వం ఇప్పటి వరకు పాలన అందించింది. అదే విధంగా ఎంత వరకు చేయగలం అన్నది ఎంతో ఆలోచించి కొత్త మేనిఫెస్టోలో హామీలు ఇచ్చారు.

– మారంరెడ్డి పెద్ద సుబ్బమ్మ, గణపవరం, త్రిపురాంతకం మండలం

సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట



సంక్షేమంతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేశారు. సంక్షేమ పథకాల కొనసాగింపునకు నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్శిటీ, స్కిల్ కాలేజీలు, స్కిల్ హబ్‌ల ద్వారా శిక్షణ కల్పించి వందశాతం ఉపాధి అవకాశాలు కల్పించడం, దాంతోపాటు శిక్షణ సమయంలో బాలురకు రూ.2500, బాలికలకు రూ.3 వేలు స్టైఫండ్ ఇవ్వడం నిజంగా అభినందనీయం. దీనివల్ల శిక్షణ పొందే సమయంలోను ఆర్థిక ఇబ్బందులను అధిగమించడం, అనంతరం నేరుగా ఉద్యోగాన్ని పొందడం ద్వారా నిరుద్యోగితను తగ్గించేందుకు ఉపయోగపడుతుంది. వీటితోపాటు ఎంబీబీఎస్ సీట్లు, మెడికల్ పీజీ సీట్ల పెంపు, 17 మెడికల్ కాలేజీల నిర్మాణం, తదితరాలతో రాష్ట్ర దశ దిశను మారుస్తున్నారు.

– జంకె వెంకటరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు

ప్రజల జీవనశైలిని మార్చేలా..



రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా అద్భుతంగా మలుపుతిప్పేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో ప్రకటించారు. ప్రధానంగా పేద పిల్లలు చదువుకు దూరంకాకుండా అమ్మఒడి పెంచడం, నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం, డ్రైవర్ల ప్రమాద బీమా 10 లక్షలకు పెంచడం, ఇంకా రైతు భరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచడం, అర్హులకు ఇళ్లస్థలాలు, మత్స్యకార భరోసా, లా నేస్తం వంటి అద్భుతమైన పథకాలను ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది.

– అన్నా రాంబాబు, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి

అందరికీ న్యాయం..



అన్నీ వర్గాలకు న్యాయం చేసే మేనిఫెస్టోను వైఎస్సార్ సీపీ రూపొందించింది. చంద్రబాబులా అధికారం కోసం నెరవేర్చలేని హామీలు జగన్ అన్న ఎన్నటికీ ఇవ్వరు. జగనన్న ఎప్పుడూ చేయగలిగిందే చెప్తారు. క్లారిటీగా చేసేది రెండు పేజీలలో ప్రజలకు అర్థం అయ్యేలా వివరం తెలిపి ఓట్లు అడుగుతారు. గతంలో చేయగలిగినవే చెప్పారు. 99 శాతం హామీలు నెరవేర్చారు. ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత జగనన్నదే.

– బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి

ఆచరణ సాధ్యమైన హామీలనే ఇచ్చారు



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆచరణ సాధ్యమైన హామీలను మేనిఫెస్టోలో ఇచ్చారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయకూడదన్న ఉద్దేశంతోనే జగన్ తన మేనిఫెస్టోను రూపొందించారు. పేదలు, మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ఉంది. తెలుగుదేశం పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలను ఎరగా వేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తోం.

– యం.డి.గఫార్ అలీఖాన్, కరస్పాండెంట్ ఎంజీ బీఈడీ కళాశాల, కంభం

పెన్షన్లు పెంచుతామనడం ఆనందంగా ఉంది



రానున్న ఎన్నికల్లో మళ్లీ తాను గెలిస్తే పెన్షన్లు రూ.3500 వరకు పెంచుతానని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించటం ఎంతో ఆనందంగా ఉంది. రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తే చేయూత పథకం రూ.75 వేల నుంచి రూ.లక్షా 20 వేలకు పెంచటం, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో భాగంగా రూ.3 లక్షల రుణం, అమ్మఒడి పథకాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు పెంచటం వల్ల ఎంతో మంది నిరుపేదలకు లబ్ధి చేకూరనుంది.

– షేక్ హారున్ రషీద్, వికలాంగుడు, పెద్దదోర్నాల

గతం కంటే మెరుగైన పాలన



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో గతం కంటే మెరుగైన పాలన అందించడంతో పాటు, ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతుంది. జగనన్న హామీ ఇస్తే నూరు శాతం కచ్చితంగా నెరవేర్చుతారు. సీఎం జగనన్న నెరవేర్చలేని ఏ హామీయైనా ఎవరికీ అమలు చేయడం సాధ్యం కాదు. సాధ్యమైన హామీలు మాత్రమే జగనన్న ఇస్తాడు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత, రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధికి, యువతకు, రాష్ట్ర ప్రగతికి సీఎం పెద్దపీట వేశారన్నారు.

– కేపీ నాగార్జునరెడ్డి, ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి

అందరికీ ఆమోద యోగ్యమే



వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలందరికీ ఆమోద యోగ్యమైందిగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో పేదల స్థితిగతులను మార్చేసిన పథకాలన్నిటినీ కొనసాగిస్తూ మరికొన్ని మెరుగైన పథకాలను అమలు పరచడం హర్షించదగిన విషయం. 2014లో చంద్రబాబు ఓట్ల కోసం అలవికాని పథకాలతో కూడిన మేనిఫెస్టో అమలు పరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాడు. ఏ ఒక్క పథకం సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడు. అందుకే తదుపరి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. ఇప్పుడు ఏదోఒక రకంగా అధికారంలోకి రావటానికి కుయుక్తులు పన్నుతున్నారు.

– తాటిపర్తి చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి

అన్ని రంగాలకు అండగా..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పారంటే.. చేస్తారంతే. టీడీపీవి దొంగ మాటలు, మాయా పత్రాలు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు అండగా, మేలు చేసేలా ఉంది. గతంలో ఇచ్చిన హామీలను ఐదేళ్లలో 99 శాతం అమలు చేశారు. అందుకే ప్రజల్లో ఆయనపై నమ్మకం ఉంది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థికాభివృద్ధికి, పేదరికం నుంచి బయట పడే విధంగా, పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా మేనిఫెస్టో ఉంది. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం. ఈ బృహత్తర పథకాల అమలుకు చేయూతనిద్దాం.

– దద్దాల నారాయణ యాదవ్, వైఎస్సార్ సీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి

మోసగాళ్లకు కాలం చెల్లింది



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయే టీడీపీ కుటమి నాయకుల మోసగాళ్లకు కాలం చెల్లింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి ఉంటారు. రైతులను ఆదుకుంటూ ముందుకొచ్చే జగన్ లాంటి నాయకుడు కావాలి. అలాంటి నాయకుడిని ఎన్నుకుంటే రైతు జీవనం సాగించగలరు. ఆర్థికంగా ఎంతో కొంత ఊతమిచ్చే నాయకుడినే గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నాం.

– ఏర్వ మల్లికార్జునరెడ్డి, బోయిదగుంపుల, పెద్దారవీడు మండలం

ప్రజల మేలు కోరే జగనన్నకే ఓటు వేద్దాం

● మంత్రి మేరుగు నాగార్జున



బూరేపల్లి కాలనీలో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: ప్రజల మేలు కోరే జగనన్నకే మన ఓటు వేద్దామని సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని బూరేపల్లి పునరావాస కాలనీ, అన్నంగి గ్రామాల్లో శనివారం పార్టీ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచి వారు కూడా సమాజంలో భాగస్వాములే అంటూ వారి సర్వతోముఖాభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రాజకీయాలు ఒక్క వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాలను భాగస్వాములుగా చేర్చి రాజ్యాధికారం కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు, అతని అనుచర గణం దళితుల పట్ల చూపుతున్న వివక్ష, వారిని తూలనాడుతూ చేసే వ్యాఖ్యలు ప్రజలందరికీ తెలుసని అన్నారు.

ఎన్నికల సమయంలో మాత్రం ఓట్ల కోసం మేము మీకు అన్నీ చేస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏం చేశారో తెలుసుకోవాలంటూ హితవు పలికారు. బీసీల వెన్ను విరిచిన చంద్రబాబు తాము బీసీలను ఉద్ధరిస్తున్నట్లు డాంబికాలు పలికారని అన్నారు. బీసీలకు వెన్ను పోటు పొడిచిన విషయం ప్యాకేజీతో మర్చిపోయిన పవన్ కల్యాణ్ చంద్రబాబు కాళ్లదగ్గర కూర్చుని బీసీలకు పెద్ద పీట వేసినట్లు ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. 2019లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టోను తూచా తప్పకుండా 99 శాతం నెరవేర్చారని అన్నారు. ఇప్పుడు కూడా గత పథకాలను కొనసాగిస్తూ వాటికి ఇచ్చే డబ్బును పెంచారని, 2024 మేనిఫెస్టో జనరంజకంగా ఉందని చెప్పారు.

ప్రజలకు మేలు చేసే వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, తేళ్ల పుల్లారావు, మజీద్, లక్ష్మీనారాయణ, మేకల కృష్ణారెడ్డి, నలమలపు సుబ్బారెడ్డి, పిట్టల ఆంజనేయులు, జయమ్మ మస్తానమ్మ సింగయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలువురు, గ్రామ నాయకులు కన్నెబోయిన వెంకటాద్రి, రాయపాటి రమేష్, అన్వేష్, దుడ్డు వినోద్, గ్రామ సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరి, మాజీ ఎంపీపీ నారా విజయలక్ష్మి, ఎంపీటీసీ రాయపాటి వెంకట సుజాత, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన ఐదు కుటుంబాలు

బూరేపల్లి పునరావాస కాలనీలో నివసిస్తున్న ఐదు కుటుంబాల వారు టీడీపీని వీడి స్థానిక నాయకుడు కన్నెబోయిన వెంకటాద్రి ఆధ్వర్యంలో మంత్రి మేరుగు నాగార్జున సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి మంత్రి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

సీఎం హెలీప్యాడ్, సభా ప్రాంగణం పరిశీలన



టంగుటూరులో హెలీ ప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30న టంగుటూరులో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో టంగుటూరు జూనో బేజరీ సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని, టంగుటూరు సెంటర్లో సీఎం సభా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం పరిశీలించారు. సీఎం పర్యటన వివరాలు, ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో చర్చించి ప్రజలకు ఏటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సింగరాయకొండ మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, మేదర మిట్ల భరత్‌రెడ్డి, బొగసముద్రం భాస్కరరెడ్డి, మర్రిపూడి నాగయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెప్పింది చేస్తారంతే



రోడ్‌షోలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

● ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఒంగోలు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పిన పథకాలు తూచా తప్పకుండా గత ఐదేళ్లుగా అమలు చేశారని, మరోసారి వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపిస్తే పేద, బడుగు వర్గాల సంక్షేమానికి పూర్తిస్థాయిలో పథకాలు అమలు చేస్తారని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి 8 గంటలకు వారు త్రోవగుంట బొమ్మల సెంటర్‌కు చేరుకున్నారు. త్రోవగుంట ఎస్సీ కాలనీ, ఇస్లాంపేట వాసులు పూలమాలలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. తొలుత అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మదర్ థెరిస్సా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రోడ్‌షోలో త్రోవగుంట, ముక్తినూతలపాడు, గుడిమెళ్లపాడుకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని, చెవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవ్వాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలన్నా వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు. నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలలు, వైద్యశాలలు అభివృద్ధి చెందాయని, నూతన వైద్యశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఒంగోలు నగరంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని, త్వరలో మరికొందరికి ఇవ్వనున్నామన్నారు. ప్రధాన సమస్యగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్లు తొలగించి అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను పూర్తిచేశామన్నారు. కరోనా సమయంలో సొంత డబ్బులు వెచ్చించి రిమ్స్‌లో పలు సదుపాయాలు కల్పించామని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని బాలినేని తెలిపారు. కార్యక్రమంలో పొగాకు సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చుంచు రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు రాయపాటి అంకయ్య, రాయపాటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, కట్టా సాంబయ్య, కట్టా గోపి, 1వ డివిజన్ కార్పొరేటర్ సామ్రాజ్యం ప్రభాకర్‌రావు, 50వ డివిజన్ కార్పొరేటర్, నగర నాయకులు అయినాబత్తిన ఘనశ్యాం, ఎస్సీ నాయకులు రవి, సుబ్బయ్య పాల్గొన్నారు.

పేదలకు అండగా జగనన్న పాలన



టంగుటూరులో పర్యటిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

● డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన అందించారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. టంగుటూరులోని అంబేడ్కర్, అరుంధతీ నగర్‌లలో పల్లె పల్లెకు సిద్ధం కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు, అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పర్యటించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే కార్యాలయాలు, జన్మభూమి కమిటీల చుట్టూ రోజుల తరబడి తిరిగినా మంజూరు కాని పరిస్థితి ఉండేదన్నారు. జగనన్న సీఎం అయ్యాక సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రజలను మోసం చేయటానికి అబద్ధపు హామీలు, మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తుందని మంత్రి అన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక...

పాత వడ్డిపాలెంకు చెందిన తన్నీరు నాగరాజు, తన్నీరు వెంకటేష్, కుంచాల కిరణ్, తన్నీరు బాలాజీ, కుంచాల ఏడుకొండలు, తన్నీరు రమణకు చెందిన 40 కుటుంబాల వారు 130 మంది పార్టీలో చేరారు, వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, జెడ్పీటీసీ మన్న అరుణకుమారి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, పలు విభాగాల నేతలు పుట్టా వెంకట్రావు, కొమ్ము సురేంద్ర, కొమ్ము కోటేశ్వరరావు, కొమ్ము ప్రభుదాసు, కసుకుర్తి నవీన్, బొడ్డు రవీంద్ర, తన్నీరు వీరనారాయణ, దేవరపల్లి వరుణ్, తేళ్ల డేవిడ్, కొమ్ము పెద్ద కోటయ్య, శిఖా మసలయ్య, శిఖా హిజరాయేలు, మన్నం వెంకయ్య, మొలకలపల్లి సీతారామయ్య, గడ్డం ఆనందు, కనమాల బాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్, ఎన్నికల అబ్జర్వర్లు



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు

ఒంగోలు అర్బన్: ఎటువంటి ఆటంకాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరగాలని, అందుకు అధికార యంత్రాంగం మరింత దృష్టి సారించి విధులు నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లాకు వచ్చిన ఎన్నికల అబ్జర్వర్లు సూచించారు. శనివారం ప్రకాశం భవనంలో సాధారణ పరిశీలకులు డాక్టర్ అరవింద్ కుమార్ చౌరాసియా, కె.మెహతా, పోలీసు అబ్జర్వర్ హసీబ్ ఉర్ రెహమ్మన్, వ్యయ పరిశీలకులు రోహిత్ ఇందోరా, సాతే సందీప్ ప్రదీప్‌రావు, డ్యాక్ బిశ్వాస్‌లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో కలిసి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు, ఎన్నికల సంఘం నిబంధనలు అమలు చేస్తున్న తీరును పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. జిల్లాలో 2,183 పోలింగ్ కేంద్రాలుండగా వాటిలో 486 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల వద్ద ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. స్వీప్ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యపరుస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా జిల్లా స్థాయిలో 16 మంది ప్రత్యేక నోడల్ అధికారులను నియమించి వివిధ అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. రిటర్నింగ్ అధికారుల స్థాయిలో నియోజకవర్గాల్లో ఇదేవిధంగా ప్రత్యేక నోడల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణలు ఇచ్చామన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. నాన్ బెయిలబుల్ కేసులను కూడా ఎగ్జిక్యూటివ్ చేస్తున్నామన్నారు. లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేయించామన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ఆయా నియోజకవర్గాల్లో చేపట్టిన చర్యలను వివరించారు. వాటిపై పరిశీలకులు అరవింద్‌కుమార్ స్పందిస్తూ స్ట్రాంగ్‌రూముల వద్ద ఎటువంటి లోపాలు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, మార్కాపురం ఆర్‌ఓ రాహుల్ మీనా, ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఆర్‌ఓ శ్రీలత, నోడల్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం భవనంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలకులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మతోన్మాద పార్టీలకు ఓటమి తప్పదు

● వర్గీకరణ అంశంలో మోసం చేసిన బీజేపీ, టీడీపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి
● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలెంరాజు
● జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం
● మందా కృష్ణ మాదిగను అడ్డుపెట్టుకొని మాదిగలను అణచివేయాలని చూస్తున్న టీడీపీ, బీజేపీ

కంభం: మతోన్మాద పార్టీలతో పొత్తుపెట్టుకున్న టీడీపీ, జనసేనలకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రైస్తవ సమాజం ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలెంరాజు అన్నారు. స్థానిక ఎమ్మార్పీఎస్ డివిజన్ కార్యాలయంలో శనివారం కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. షాలెంరాజు మాట్లాడుతూ దళిత వ్యతిరేకి మోదీ, నంబర్ వన్ మోసగాడు చంద్రబాబు విష కౌగిలిలో మందా కృష్ణ మాదిగ చిక్కుకొని మాదిగలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణ మాదిగలాంటి దళారి నాయకుడిని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో మాదిగల జీవితాలతో చెలగాటమాడుతున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల సందర్భంగా బీజేపీ, తెలుగుదేశం పార్టీ నాయకులు వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చి మాదిగల ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ విషయంలో మాదిగలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన బీజేపీ.. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా వర్గీకరణ సమస్యను పార్లమెంటులో చటబద్ధత కల్పించకుండా సుప్రీం కోర్టుకు నెట్టి వేయడమంటే మాదిగల వర్గీకరణ విషయంలో మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. 2014లో డప్పుకొట్టి, చెప్పుకుట్టి, జెండాపట్టి వర్గీకరణ చేసి పెద్ద మాదిగనవుతానని చెప్పి మాదిగల అండతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వర్గీకరణ అంశాన్ని మరిచి కేసులు పెట్టి మాదిగలను అణిచివేతకు గురిచేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మాలలకు 3 మంత్రి పదవులు, మాదిగలకు 2 మంత్రి పదవులు ఇచ్చి సామాజిక న్యాయం చేశారన్నారు. ఏ కులానికి తగ్గ స్థాయిలో వారికి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తూ వారి అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. చంద్రబాబులా మాట ఇచ్చి తప్పే మనస్తత్వం జగన్‌ది కాదని.. మాట ఇచ్చాడంటే ఆ మాటపై కచ్చితంగా నిలబడి అమలు చేస్తారన్నారు. అటువంటి వ్యక్తికి అందరూ అండగా ఉండాలని వైఎస్సార్ సీపీకి రానున్న ఎన్నికల్లో ఉసురుపాత్రి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో నడుస్తున్న ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలి దిన్నె చెన్నారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నేదరపల్లి జయరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొడిచర్ల రాజు, గోనె మోహన్‌రావు, బూదాల ఆనంద్, గుర్రం రాణి, కువ్వారపు జయమ్మ, దుగ్గిపోగునాగరాజు, బద్దేటి భాస్కర్, యేసు, భరణి, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న షాలెంరాజు

ఎన్‌డీఏను ఓడించండి

మార్కాపురం: త్వరలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు దళితులకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి మండలంలోని దరిమడుగు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా గుంటూరు, కర్నూలు, అనంతపురం, గూడురు, తిరుపతి, ఒంగోలు మీదుగా మార్కాపురంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పశుపోషకుల ఆదాయం పెంచేందుకు కృషి

● జిల్లా పశువైద్యాధికారి బేబీరాణి
● ఘనంగా ప్రపంచ పశువైద్యుల దినోత్సవం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ బేబీరాణి

ఒంగోలు సెంట్రల్: పశువైద్యులు, సిబ్బంది పశుపోషకుల ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కె.బేబీరాణి సూచించారు. ప్రపంచ పశువైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక డీఎల్‌డీఏ సమావేశ మందిరంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బేబీరాణి మాట్లాడుతూ పశువైద్యులు, సిబ్బంది అధునాతన శాస్త్ర పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని పశుపోషకులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం డాక్టర్ బేబీరాణి తల్లి శ్రీరామం కమలమ్మ, అత్త వరికూటి కోటమ్మ జ్ఞాపకార్థం సమతా మహిళా వేదిక ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, టవళ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొమ్మరిల్లు అనాథాశ్రమంలో బేబీరాణి చేతుల మీదుగా అనాథ పిల్లలకు యూనిఫాం అందించారు. జిల్లా పశు వైద్యాధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెంకట రామిరెడ్డి, కోశాధికారి డాక్టర్ బసవ శంకరరావు, జిల్లా పశువైద్యుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణ, డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ కాలేషా, ఒంగోలు, మార్కాపురం ఉప సంచాలకులు డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కందులపై కేసు నమోదు

మార్కాపురం: మార్కాపురం టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈనెల 25న నామినేషన్ సందర్భంగా కాలేజీ రోడ్డులోని ఓ టీడీపీ నేత వెంచర్‌లో అనుమతిలేకుండా కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేయడం తదితర అంశాలపై ఎన్నికల అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

పదో తరగతి పాసైన ముగ్గురు ఖైదీలు

ఒంగోలు సబర్బన్: స్థానిక జిల్లా జైలులో ఖైదీలుగా ఉన్న ముగ్గురు ఓపెన్ స్కూల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారని జిల్లా జైలు పర్యవేక్షణాధికారి తెలిపారు. ఆ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో శిక్షా ఖైదీగా ఉన్న టి.సౌభాగ్యరాజ్ 317 మార్కులతో ఫస్ట్ డివిజన్‌లో పాసయ్యారన్నారు. అదేవిధంగా రిమాండ్ ఖైదీలుగా ఉన్న ఎం.రామాంజనేయులు 235 మార్కులు, షేక్ సాధిక్ గఫూర్ 201 మార్కులతో మూడో డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించారని వివరించారు. వారిని అభినందించారు.